నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

ఆదివారం 12 నవంబర్ 2023
SUNDAY, NOVEMBER 12, 2023

HYDERABAD

పేజీలు : 16
PAGES



ఫతుల్లాగూడలోని లింక్ రోడ్డు

## దూరం తగ్గింది..
## ప్రయాస తప్పింది

లింకు రోడ్లతో మారిన నగర రోడ్ల దశ

తొమ్మిదిన్నరేండ్లలో 133 చోట్ల లింకుల రోడ్లకు ప్రతిపాదనలు

5 ప్యాకేజీల్లో 66 చోట్ల లింకు రోడ్ల నిర్మాణం

రూ.1904 కోట్లతో హెచ్ఆర్డీసీఎల్ నిర్మాణ పనులు

కోర్ సిటీతో పాటు శివారు మున్సిపాలిటీల్లో ట్రాఫిక్ సమస్యలకు చెక్

సెంటర్ స్ప్రెడ్‌లో..





జేఆర్సీ కన్వెన్షన్‌లో శనివారం జరిగిన జీహెచ్ఎంసీ కాలనీ సంఘాల ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్

# ప్రతి రోజూ నీళ్లు

## వచ్చే ఐదేండ్లలో ఇదే మా లక్ష్యం.. పదేండ్లలో 24 గంటల నీటి సరఫరా

### కారు మంచిగున్నది... డ్రైవర్ మంచిగున్నడు..

మంచి ప్రభుత్వాన్ని వెన్ను తట్టడం మన బాధ్యత

తొమ్మిదిన్నరేండ్లలో కులం, మతం పంచాయితీ లేదు

నగరంలో ఓటింగ్‌కు దూరంగా ఉండటం మంచిది కాదు

బయటికొచ్చి నచ్చిన నాయకుడికి ఓటు వేయండి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్

జీహెచ్ఎంసీ కాలనీ సంఘాల ప్రతినిధులతో సమావేశం

3

**'తొమ్మిదిన్నరేండ్లలో** కులం, మతం, ప్రాంతం పంచాయితీలు లేవు... మా నగరం, మా రాష్ట్రం, మా ప్రజలు బాగుండాలనే ఫోకస్ తప్ప వేరే ధ్యాస లేదు..' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో కులం, మతం పేరిట ఒక్క ఎఫ్ఐఆర్ కూడా నమోదు కాలేదని... స్థిరమైన ప్రభుత్వం-సమర్థవంతమైన నాయకుడు ఉండటమే ఇందుకు ప్రధాన కారణమన్నారు. జూబ్లీహిల్స్ జేఆర్సీ కన్వెన్షన్ హాల్‌లో శనివారం జరిగిన జీహెచ్ఎంసీ కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధుల సమావేశంలో మంత్రి కేటీఆర్ మాట్లాడారు. కారు మంచిగున్నది... డ్రైవర్ కూడా మంచిగున్నపుడు ఎందుకు మార్చుకోవాలి ? అని ప్రజలు ఆలోచించాలన్నారు. చక్కగా పాలిస్తున్న ప్రభుత్వం ఉన్నప్పుడు వెన్నుతట్టి ప్రోత్సహించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంటుందన్నారు. వచ్చే ఐదేండ్లలో మహా నగరంలో ప్రతిరోజూ తాగునీటి సరఫరా... రానున్న పదేండ్లలో 24 గంటల నీటి సరఫరా తమ లక్ష్యమని అన్నారు. ఈ సందర్భంగా మహా నగరంలో జరిగిన అభివృద్ధి.. జరగాల్సిన అభివృద్ధికి రూపొందించిన ప్రణాళికలను ఆయన పంచుకున్నారు.

**- సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, నవంబర్ 11 (నమస్తే తెలంగాణ)**




## సోషల్ మీడియాతో జాగ్రత్త

యువతులు, మహిళలు అప్రమత్తంగా ఉండండి

అపరిచితుల ఫ్రెండ్ రిక్వెస్టులను అంగీకరించొద్దు

వీడియోకాల్స్‌కు దూరంగా ఉండండి

బెదిరింపులు, బ్లాక్‌మెయిల్‌పై ఫిర్యాదు చేయండి

నగర పోలీసు కమిషనర్ సందీప్ శాండిల్యా

6

సంప్రదించాల్సిన నంబర్లు

**9490616555**
**8712660001**

### 438 మంది అభ్యర్థులు
# 650 నామినేషన్లు

అత్యధికంగా నాంపల్లి, జూబ్లీహిల్స్ నుంచి అభ్యర్థులు

అత్యల్పంగా బహదూర్‌పుర, సికింద్రాబాద్-కంటోన్మెంట్‌లో..

రేపు పరిశీలన, 15 వరకు ఉపసంహరణ గడువు

15



శేరిలింగంపల్లి నియోజకవర్గంలో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ తొమ్మిదిన్నరేండ్లలో చేసిన అభివృద్ధిని వివరిస్తున్న ప్రభుత్వ విప్ అరెకపూడి గాంధీ

## జీహెచ్ఎంసీ ఓటర్లు
# 92,50,951

రంగారెడ్డి, మేడ్చల్, జీహెచ్ఎంసీ కలిపి
**1,09,56,477**

అత్యధికంగా శేరిలింగంపల్లిలో 7,32,587

కుత్బుల్లాపూర్‌లో 6,99,042

అత్యల్పం చార్మినార్‌లో 2,26,117

6

